తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

26 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 131

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో
# బీజేపీలో వణుకు!

మోడీ ప్రజలకు చేసిందేం లేదు

- హైదరాబాద్‌లో గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు
- పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం
- గుజరాత్ కు... తెలంగాణ పోటీ అని కేంద్రం భయపడుతోంది
- అందుకు తెలంగాణకు అన్ని విధాలా సహాయ నిరాకరణ
- నిధులేమో ఉత్తరాది వాళ్లకు... రిక్తహస్తాలేమో దక్షిణాదికి
- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

-హైదరాబాద్

ప్రధాని మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప ఆయన హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. భారతదేశంలో ఉత్తర, దక్షిణ భారతదేశాలు అనే విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని -మిగతా 3 లో



## నేడు కేబినెట్ భేటీ

- రైతు రుణమాఫీ, రైతు భరోసాపైనే ప్రధాన చర్చ
- సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కసరత్తు

హైదరాబాద్

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం జరగనున్న భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న -మిగతా 3 లో



## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

- ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
- పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

హైదరాబాద్,

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది.

-మిగతా 2 లో



-మిగతా 2 లో

## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

న్యూఢిల్లీ,

భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మాతరమే పదవిలో -మిగతా 3 లో

## సుందరీకరణకు ఓకే...
# ఇళ్ల కూల్చివేతలకు నో

పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్




- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ -మిగతా 3లో



## కరెంట్ ఛార్జీలే తెలంగాణ
# ఉద్యమ పునాది

- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

రాజన్నసిరిసిల్ల,

కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్

-మిగతా 3 లో

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన



- సచివాలయం ముందు ధర్నాకు యత్నం
- ఏక్ పోలీస్-ఏక్ స్టేట్’ విధానాన్ని అమలు చేయాలి
- అడ్డుకుని పంపించేసిన పోలీసులు

హైదరాబాద్,

పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ’ఏక్ పోలీస్ ఏక్ స్టేట్’ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు -మిగతా 3 లో

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

జర్మనీ పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోడీ ఆహ్వానం


న్యూఢిల్లీ:

భారత్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా జర్మనీ పారిశ్రామికవేత్తలను ప్రధాని మోడీ ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత్ కన్నా మెరుగైన ప్రాంతం లేదని చెప్పారు. భారత్ అభివృద్ధి పయనంలో చేతులు కలిపేందుకు ఇది సరైన సమయమని పిలుపునిచ్చారు. జర్మనీ బిజినెస్‌లకు సంబంధించి 18వ ఆసియా-పసిఫిక్ సమావేశంలో -మిగతా 3 లో



## బీరు బాటిల్‌లో బల్లి అవశేషాలు

### సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి



**వికారాబాద్,**

పార్టీ చేసుకుందామని పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. బడ్‌వైజర్ బీరు తాగుదామని ఓపెన్ చేయబోయిన వ్యక్తికి అందులో బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో షాకైన వ్యక్తి.. బాటిల్‌ను ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి తనకు మందు అమ్మిన వైన్ షాపు యజమాని ముందుంచాడు. కానీ తనకేమీ సంబంధం లేదని దబాయించడంతో సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ పార్టీ చేసుకోవడానికి రూ. 4వేల విలువైన మద్యాన్ని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు నుంచి బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును తీసుకున్నారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేడాగా కనిపించింది. అదేంటని క్షుణ్ణంగా పరిశీలించగా అతని దిమ్మతిరిగిపోయింది. బడ్‌వైజర్ బీరు బాటిల్లో చనిపోయిన బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో ఒక్కసారిగా షాకైన వాళ్లు.. వెంటనే తమకు మందు అమ్మిన వైన్ షాపునకు వెళ్లారు. బీరు బాటిల్‌లో బల్లి ఉందని చూపిస్తే సదరు వైన్ షాపు యజమాని తమకేమీ సంబంధం లేదని దబాయించాడు. కంపెనీ నుంచే అలా వచ్చి ఉంటుంది.. మేమేం చేస్తామంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో లక్ష్మీకాంత్ రెడ్డి బీర్ బాటిల్ వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఈ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిపై మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## ప్రజావాణికి మొత్తం 509 దరఖాస్తులు



**హైదరాబాద్,**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 509 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 35, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

### తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

**హైదరాబాద్**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరఫు న్యాయవాదులు. దీనిపై ఇవాళ

# బీసీ కులగణనపై కాంగ్రెస్ ఫోకస్

**-రాష్ట్ర విధానంపై అధిష్టాన పెద్దలకు వివరణ**

**- కేసీతో డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ భేటీ**

**- వేర్వేరుగా జరిగిన భేటీల్లో రాష్ట్రంలో తాజా పరిస్థితులపై ఆరా**

**- క్యాబినెట్ విస్తరణ, కొత్త కమిటీల్లో అన్ని వర్గాలకు చోటుపై సుదీర్ఘ చర్చ**

**న్యూఢిల్లీ బ్యూరో**

దేశ వ్యాప్తంగా జన గణనలో కుల గణనపై ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు మొదలు పెట్టింది. ఈ దిశలో పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై ఫోకస్ చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో బీసీ కులగణనపై హైకమాండ్ పెద్దలు దృష్టి సారించారు. ఈ సందర్భంగా శుక్రవారం అన్ని రాష్ట్రాలతో బీసీ కులగణనపై సమావేశం నిర్వహించారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో భేటీ కావాల్సి ఉంది. అయితే డిప్యూటీ సీఎం భట్టి ఈ సమావేశానికి హాజరుకాగా మహేశ్ కుమార్ గౌడ్ ఫ్లైట్ రెండు గంటలు ఆలస్యం కావడంతో విడి విడిగా నేతలు భేటీ అయ్యారు. ఈ భేటీల్లో బీసీ కులగణన సర్వే విధివిధానాలు, దశల వారీగా చేపట్టనున్న సర్వేపై ఆరా తీశారు. ఈ నెల 28 నుంచి ఉమ్మడి జిల్లాల్లో చేపట్టబోయే కుల గణన విధానాలను నేతలు అధిష్టానానికి వివరించినట్టు తెలిసింది.

**ప్రజా రంజకంగా పాలన**

తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రజా రంజకంగా సాగుతోందని కేసీ వేణుగోపాల్‌కు డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ భేటీలో



బీసీ కులగణన అంశం తర్వాత%ూ% రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. గడిచిన మూడు నెలల పాలనపై రిపోర్ట్‌ను అందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ దిశలో తెరపైకి వచ్చిన హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ, మంత్రి వ్యాఖ్యలు, ఇతర తాజా రాజకీయ పరిస్థితులు, సంక్షేమ కార్యక్రమాలు, అభివద్ధిపై కేసీకి భట్టి వివరించారు. అనంతరం అన్ని రాష్ట్రాల నేతలతో జరిగిన బీసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నట్టు పార్టీ ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం కులగణనకు సర్వం సిద్ధం చేసిందని పార్టీ నేతలకు వివరించారు. కులగణనపై స్పష్టత రాగానే%ూ% ప్రభుత్వం అమలు చేయబోయే స్కీంలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల సాధన, ఇతర అంశాలను డిప్యూటీ సీఎం వివరించారు. దాదాపు కాంగ్రెస్ పది నెలల పాలనపై రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నట్లు వెల్లడించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇతర దేశాల వేదికగా సోషల్ మీడియా ప్రచారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ స్పెషల్ అబ్జర్వర్‌గా ఉన్న భట్టి ఇటీవల తొలిసారి ఆ రాష్ట్రంలో పర్యటించారు. స్థానిక నేతలతో భేటీ అయి%ూ% అక్కడ పార్టీని విజయ తీరాలకు చేర్చడంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ పర్యటనలో అక్కడ సేకరించిన సమాచారాన్ని కేసీతో భేటీలో వెల్లడించారు. అక్కడి పరిణామాలు, రాజకీయాలు, గెలుపు అవకాశాలు, ప్రచార అస్త్రాలపై కేసీ దష్టికి తీసుకెళ్లారు. అనంతరం పార్టీ ట్రెజరర్ అజరు మాకెన్‌తోనూ భట్టి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలోనూ జార?ండ్‌లో పార్టీ గెలుపు అంశాలను చర్చించినట్టు డిప్యూటీ సీఎం ఆఫీస్ వర్గాలు తెలిపాయి.

**నెల పనితీరుపై ప్రోగ్రెస్ కార్డు**

అధిష్టానం పిలుపుతో హస్తినకు చేరిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం సాయంత్రం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కేసీ నివాసంలో దాదాపు అరగంటకుపైగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. ముందుగా పీసీసీ చీఫ్‌గా తన నెలవారి ప్రోగ్రెస్ కార్డును మహేశ్ కుమార్ గౌడ్ అందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. హైడ్రా, మూసీ సుందరీకరణ, గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళన పై విపక్షాలు రాద్ధాంతం చేస్తోన్నా%ూ% ఏ విధంగా వాటిని తిప్పి కొడుతున్న విషయాలను అందులో ప్రస్తావించారు. అలాగే సోషల్ మీడియా, ఇతర దారుల్లోని ప్రజల్ని తప్పు దారిపట్టించేలా బీఆర్ఎస్, బీజేపీ చేస్తోన్న ప్రయత్నాలను ఎలా అడ్డుకుం టున్నారో ఆ అంశాలను వివరించారు. ప్రధానంగా తెలంగాణలో చేపట్టబోయే బీసీ కులగణనపై కేసీకి మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. అలాగే పీసీసీ కొత్త కమిటీలపై అధిష్టానంతో చర్చించినట్టు తెలిసింది. అన్ని వర్గాలకు అవకాశం ఇస్తూ.. ఏ విధంగా పార్టీని బలోపేతం చేయబోతున్న అంశాలను కేసీ దష్టికి తీసుకెళ్లారు. కాగా మూడో రోజు పర్యటనలో పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంకా గాంధీని మహేశ్ కుమార్ గౌడ్ కలవనున్నట్లు సమాచారం. త్వరలో కొత్త కమిటీలు

# దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**-కమలా గెలిస్తే చైనా ఆడేసుకుంటుందన్న ట్రంప్**

**వాషింగ్టన్**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు



బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారిమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక, సీఎన్‌బీసీ ఆల్ అమెరికన్ ఎకనమిక్ సర్వేలోనూ ట్రంప్ .. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

# ఖాన్ యూనిస్‌లో ఊచకోత

**-ఇజ్రాయిల్ దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన 38మంది బలి**

**-మృతుల్లో 14మంది పిల్లలే**

**- అల్ షాటి శిబిరంపై దాడిలో మరో 20మంది మృతి**

**- లెబనాన్‌లో మరణించిన ముగ్గురు జర్నలిస్టులు**

**- కాల్పుల విరమణకే ప్రాధాన్యత అన్న లెబనాన్ ప్రధాని జాతి నిర్మూలన ఆపండి : బ్లింకెన్‌తో జోర్డాన్ మంత్రి స్పష్టీకరణ**

**గాజా, బీరుట్:**

ఖాన్ యూనిస్ నగరంలో నివాస భవంతులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన 38మంది మరణించారు. వీరిలో 14మంది పిల్లలే వున్నారు. ఆ దాడుల అనంతరం అల్ షాటి శరణార్థ శిబిరంపై కూడా దాడి జరిగింది. ఆ దాడిలో మరో 20మంది మరణించారు. ఉత్తర గాజాలోని జాబాలియా శరణార్థ శిబిరంలో డజనుకు పైగా నివాస భవనాలను ఇజ్రాయిల్ మిలటరీ పేల్చివేసింది. ఈ దాడిని పెద్ద ఊచకోతగా గాజా పౌర రక్షణ దళాలు అభివర్ణిస్తూ, పెద్ద సంఖ్యలో మరణాలు నమోదయ్యే అవకాశం వుందని



హెచ్చరించాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ బలగాలు పెద్ద సంఖ్యలో అరెస్టులకు పాల్పడ్డాయి. పలు ఇళ్లపై దాడులు చేసి, వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ 65మందిని అదుపులోకి తీసుకున్నారని స్థానిక వర్గాలు తెలిపాయి. ఒక ఇంటిని తాత్కాలిక మిలటరీ ఔట్‌పోస్టుగా మార్చి అరెస్టు చేసిన వారందరినీ అక్కడకు తరలించి, ఇంటరాగేషన్‌కు దిగినట్లు తెలుస్తోంది. జాతి ప్రక్షాళన చర్యలను ఇజ్రాయిల్ తక్షణమే ఆపాలని జోర్డాన్ డిమాండ్ చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌తో భేటీలో జోర్డాన్ విదేశాంగ మంత్రి ఐమెన్ సఫాది స్పష్టం చేశారు.

ఆస్పత్రిపై దాడి : చిక్కుకున్న 150మంది రోగులు

ఉత్తర గాజాలో ఇంకా పనిచేస్తున్న అతి కొద్ది ఆస్పత్రుల్లో కమల్ అద్వాన్ ఒకటి. శుక్రవారం ఆస్పత్రిపై దాడి చేయడంతో లోపల 150మంది రోగులు చిక్కుకుపోయారు. గురువారం మధ్యాహ్నం ఆ ఆస్పత్రిపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు జరిపింది. ఆస్పత్రిలోని ఆక్సిజన్ స్టేషన్‌పై దాడి చేసిన ట్యాంకులు దాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. ఈ దాడి ఫలితంగా అనేకమంది పిల్లలు మరణించారు. సిబ్బంది గాయపడ్డారని ఆస్పత్రి డైరెక్టర్ హుస్సమ్ అబూ సఫియా తెలిపారు. గత 20రోజుల దిగ్బంధనంలో వైద్య సేవలు బాగా దెబ్బతిన్నాయని గాజాలోని పౌర రక్షణ దళాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ ప్రతినిధి బృందం ఆదివారం దోహా బయలుదేరి వెళ్లనుంది. కాల్పుల విరమణ కోసం మళ్ళీ ప్రయత్నాలు ప్రారంభించనున్నట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో దోహాలో అందరూ సమావేశం కానున్నారు. ఇప్పటివరకు గాజాలో 42,847మంది మరణించగా, 1,00,544మంది గాయపడ్డారు.

**ముగ్గురు జర్నలిస్టులు మృతి**

మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులు మరణించారు. ఈ దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తూ ఇదొక దారుణమైన నేరమని వ్యాఖ్యానించింది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI : TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో బీజేపీలో వణుకు!

(మొదటి తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణమయ్యాయని వివరించారు. దేశంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో అనేక విప్లమాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. గతంలో ఉత్తర భారతదేశం నుంచి ప్రధాని అయితే, దక్షిణ భారతం నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందనీ, ప్రధాని మోడీ ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దక్షిణాది నుంచి పెద్ద ఎత్తున పన్నులు తీసుకుంటున్నారనీ, కానీ తిరిగి ఇస్తున్నది చాలా స్వల్పమని చెప్పారు. కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక రూపాయి పంపిస్తే, కేవలం 40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే ఏడు రూపాయలు, బీహార్‌కు రూ.6 వెనక్కి వస్తున్నాయని ఉదహరించారు. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి



చేస్తామన్నారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉన్నదనీ, గుజరాత్‌లోని సర్దార్ వల్లభారు పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకున్నారనీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే భయం బీజేపీకి ఉందనీ, దానికి బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నదని అన్నారు. పదేండ్లు ప్రభుత్వాన్ని నడిపిన మాజీ సీఎం కేసీఆర్ పదిసార్లు కూడా సెక్రెటేరియట్‌కు రాలేదనీ, ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని విమర్శించారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. ఆయనకు ప్రజలు ఇచ్చిన తీర్పు నచ్చకుంటే ఇంట్లో కూర్చోవాలనీ, ప్రభుత్వాన్ని పనిచేయనివ్వాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజల ఆలోచనలు పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్‌ను పడగొట్టాలని అనుకుంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా తనకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

# నేడు కేబినెట్ భేటీ

(మొదటి తరువాయి)

విచారణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వీటితో పాటు అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాపైనా మంత్రుల బందం చర్చించనుంది. ఆగస్టు 15లోగా పంట రుణాల మాఫీ చేస్తామంటూ సీఎం ప్రకటించిన నేపథ్యంలో,ప్రధానంగా ఇదే అంశంపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు, రైతుభరోసాకు మరో రూ.7వేల కోట్లు అవసరమవడంతో, నిధుల సేకరణ ఎలా అనే అంశంపై కేబినెట్‌లో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. రైతులతో ముడిపడి ఉన్న ఈ రెండు అంశాలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకోవడంతో సాధ్యమైనంత త్వరగా వీటిని అమలు చేసి ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఏకకాలంలో, ఏక మొత్తంలో రైతులు తీసుకున్న రూ.2లక్షల వరకు రుణాలన్నీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రుణమాఫీ విషయంలో కొందరిని మినహాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం కిసాన్, ప్రధాన మంత్రి బీమా యోజన పథకంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారు, ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో .రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్టు తెలిసింది. రుణమాఫీ పథకానికి ఎప్పటి నుంచి కట్ ఆఫ్ డేట్‌ను నిర్ణయించాలి, ఇంకా ఎలాంటి నిబంధనలు విధించాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. దీనిపై క్యాబినెట్ భేటీలో కూలంకషంగా చర్చించి, మంత్రుల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని సీఎం ఆలోచిస్తున్నారు. అలాగే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను నిర్వహించాల్సి ఉన్నందున ప్రారంభ తేదీని ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సమాయత్తమవుతోంది. ఎన్నికల కోడ్ అనంతరం జరుగుతున్న ఈ భేటీలో వివిధ పథకాలకు, అభివృద్ధి పనులకు కేటాయింపులు, సమావేశాల నిర్వహణ, అధికార చిహ్నం, పార్లమెంట్ సెగ్మెంట్‌కో జిల్లాగా, 17 జిల్లాలకు కుదింపు, రాష్ట్ర విభజన అంశాల్లోని 9, 10 షెడ్యూల్‌కు సంబంధించిన ఆస్తులపైనా చర్చించనున్నట్టు సమాచారం. గవర్నర్ సంతకమయినా సాంకేతిక సమస్యతో బ్రేక్ పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతో పాటు ఏపీ తెలంగాణ ఉద్యోగుల అంశాల గురించి ఈ భేటీలో చర్చించే అవకాశముంది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన అవినీతి, ఆరోపణలు, చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో వెలుగుచూసిన కుంభకోణంపై కొనసాగుతోన్న విచారణలు, కేంద్ర నివేదికల ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు గత ప్రభుత్వంలో ఆయా శాఖలకు వ్యవహరించిన

# కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

(మొదటి తరువాయి)

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

(మొదటి తరువాయి)

సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా? వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు? వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం? అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి? మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి? చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది?' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

# సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

(మొదటి తరువాయి)

కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ ప్రసంగించారు. 'మేక్ ఇన్ ఇండియా' 'మేక్ ఫర్ ది వరల్డ్' చొరవలో చేరాల్సిందిగా విదేశీ పెట్టుబడిదారులను కోరారు. నైపుణ్యాలు కలిగిన భారతీయుల కోసం 20వేల నుండి 90వేలకు వీసాలను పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత్‌లో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగిన కార్మిక శక్తి పట్ల జర్మనీ వ్యక్తం చేసిన విశ్వాసం అద్భుతంగా, విస్మయపరిచే రీతిలో వుందని మోడీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి, ఉత్పత్తికి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతోందని అన్నారు. శక్తివంతమైన ప్రజాస్వామ్యం, జనాభా, డిమాండ్, డేటా వంటి బలమైన పునాదులపై నేడు భారత్ నిలబడి వుందని అన్నారు.

# సుందరీకరణకు ఓకే...ఇళ్ల కూల్చివేతలకు నో

(మొదటి తరువాయి)

చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు.

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

(మొదటి తరువాయి)

ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు.

## హుజూర్ నగర్ లో మహా రుద్రాభిషేకం



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**

హుజూర్ నగర్ పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ ఆదివారం (అక్టోబర్27) సాయంత్రం 45 మంది నాగసాధువులచే 8 అడుగుల మట్టి తో తయారు చేసిన శివలింగానికి జల ఫల పుష్ప పంచామృతాలతో అభిషేకాలు చేపట్టే మహా అద్భుత కార్యక్రమం జరుగుతుంది. ఇట్టి మహా రుద్రాభిషేకం నిర్వహణ మనం కనులారా చూసేందుకు నిర్వహణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బంధుమిత్ర కుటుంబ సమేతంగా మహా రుద్రాభిషేకం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో ఇప్ప ప్రభాకర్ మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి భరోసాని కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు, మండల యువమోర్చ అధ్యక్షులు భూమాండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్, సీనియర్ నాయకులు గడ్డం రమేష్, భూమండ్ల మురళి, పన్నీరు గంగాధర్, బీరకాయలు ఈశ్వర్, బీరకాయల సిద్ధు, బీరకాయల గణేష్ తదితరులు పాల్గొన్నారు.౦

## నూతన ఉపాధ్యాయులకు అవగాహన ఆత్మీయ సన్మాన కార్యక్రమం




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్ యాదాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంటు మేనేజ్మెంట్ లోని డిఎస్సీ-2024 నూతన ఉపాధ్యాయులకు అవగాహన, ఆత్మీయ, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి మరియు రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్,ఎమ్మెల్సీ కాంటెస్టింగ్ అభ్యర్థి డాక్టర్ దుర్గం రవి , మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి ,గజిటేడ్ హెడ్మాస్టర్ భాస్కర్, జిల్లా , రాష్ట్ర నాయకులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సీఐ సోలోమన్ రాజుకి సన్మానం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజు ఆత్మకూరు(ఎం) మండల పాస్టర్స్ కమిటీ వారు నూతనంగా ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ అయిన సందర్భంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన సొలొమోన్ రాజుని మర్యాద పూర్వకంగా కలిసి వారిని చాలువతో సన్మానం చేసినారు.మండల పాస్టర్స్ కమిటీ వారు ఆలేరు నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు రెవ.ఇస్సాక్ మందుల, రెవ.కే.దానియేల్, ఎం ఆనందం,కే.దావిడు,చినబాబు,ఎస్ పౌల్ పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభను విజయవంతం చేయండి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అక్టోబర్ 29 వ తేదీన దేవిశ్రీ గార్డెన్ లో జరిగే సిపిఎం 8 వ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు ఒక ప్రకటనలో కోరారు.సిపిఎం మండల మహాసభకు మండలవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 200 మందిప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభల జయప్రదం కోసం అందరూ ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తిచేశారు.సిపిఎం 3 సంవత్సరాల కాలంలో అనేక ప్రజాఉద్యమాల నునిర్వహించిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా గ్రామీణ స్థాయిలో నిరసనలు ఆందోళనలను నిర్వహించిందన్నారు,మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లసమస్య,ఆర్టీసీ బస్సుల సమస్య లాంటి వాటిపై పోరాడిఫలితాలను సాధించిందని పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు లాంటిసమస్యలపైపోరాటాలునడిపిందన్నారు.రైతంగా సమస్యగా ఉన్న బునాదిగాని కాలువనిధుల,పనుల పూర్తి కోసం కొట్లాడి నిధులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారుభవిష్యత్తు మరిన్ని ప్రజా పోరాటాలను నిర్వహించేందుకు అక్టోబర్ 29 న నిర్వహించనున్న మహాసభకు వివిధ వర్గాల ప్రజలు వ్యాపారస్తులు తమ హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తొలి,మలి దశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం తో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 27న జిల్లా, డివిజన్,మండల స్థాయిలలో పత్రిక సమావేశం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, గంధమల్ల మల్లమ్మ, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా కోకన్వీనర్ బత్తిని రవి,జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, మండలాధ్యక్షులు మారగొని శ్రీనివాస్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మేడీ నాగరాజు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన మేడి నాగరాజు ఉన్నత చదువుల కోసం హైదరాబాదులో ఉంటూ తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మేడి నాగరాజు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు . గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్న విద్యార్థుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు . ఈ సందర్భంగా మేడి నాగరాజు మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి మొట్ట మొదటి సారి షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తి కుమార్ మాదిగని నియమించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు

## బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ సోలోమన్ రాజు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామం మధిర శేరుబావీ దగ్గర నకిలీ బాబా వేషంలో వచ్చి వాకిటి మల్లారెడ్డి ఇంట్లో నగదు చోరీ జరిగిన సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటన నుద్దేశించి ప్రజలకు అవగాహన కోసం సిఐ సోలోమన్ రాజు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు బాబా వేషం ధరించి మాయమాటలతో ప్రజలకు చెబుతూ మీ కుటుంబ సభ్యులకు దోషాలు ఉన్నాయని, మీరు నష్టపోతారని,మీకు కుటుంబం కష్టాలు తప్పవని కల్లబొల్లి మాటలతో ప్రజలను దొంగ బాబాలు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని సిఐ సూచించారు. ఎవరైనా గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానస్పదంగా కనిపించీనట్లైన వెంటనే 100 కి లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందిచాలనీ తెలిపారు.

## కాంగ్రెస్ సేవా దళ్ ను బలోపేతం చెయ్యాలి

**-సేవాదళ్ జిల్లా ఇంచార్జి మహంకాళి దాస్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళిదాసు హాజరై మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలమేరకు దశాబ్ద ఉత్సవాలు నవంబర్ 20 గాంధీభవన్లో రాష్ట్రవ్యాప్తంగా పది వేల మంది సేవా దళ్ కార్యకర్తలతో జరిగే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఐదు వందల మంది సేవా వాలంటరీస్ హాజరైయ్యే విదంగా కృషి చెయ్యాలని,గ్రామీణ,మండల, టౌన్ బూత్ స్థాయి కమిటీలు వేసి బలోపేతం కొరకు కృషి చేయాలని,రానున్న రోజుల్లో సేవాదళ్ పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది. నామినేట్ పోస్టులలో కూడా రాష్ట్ర అధ్యక్షులు మేరకు పిసిసి అధ్యక్షులతో మాట్లాడి ప్రత్యేకంగా పనిచేసిన వారికి గుర్తింపు ఉంటదని నామినేట్ పదవులు అవకాశాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిందని,అదే బిఆర్ఎస్ పాలనలో 35000 ఉద్యోగాలు 10 సంవత్సరాలు పట్టిందని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్ఠం కొరకు పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ పొత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జనగాం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్, మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి,కాంగ్రెస్ సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు చప్పుడు శిరీష, ఉమారాణి బ్లాకు అధ్యక్షులు నరసింహ, వేషాల రాజు, యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ రాజేష్, తుర్కపల్లి ప్రెసిడెంట్ రాజు గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రసాద వితరణ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ బాబా శుక్రవారం రోజు కనకదుర్గ మాత ఆలయంలో ఆత్మీయులతో కలిసి అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.

## బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు(ఎం)మండలం పరిధిలోని గ్రామాలు రహీంఖాన్ పేట టి రేపాక గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొని నరేంద్ర నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో భూతు అధ్యక్షులు బూడిద నరేందర్, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

**-మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్**



**తరంగాలు/ నల్లబెల్లి:** నేడు జరిగే ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ అన్నారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళితరత్న మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ మాట్లాడుతూ నేడు జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను వరంగల్,హనుమకొండ, భూపాలపల్లి,ములుగు, మహబూబాద్,జనగాం ఆరు జిల్లాల నుండి మాదిగ యువకులు,ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రతినిధులు, మహిళలు,నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.ఈనెల 26న 2 గంటలకు కన్వెన్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహా ధర్మ యుద్ధ సదస్సుకు ముఖ్యఅతిథిగా దండోరా దళపతి మందకృష్ణ మాదిగ హాజరై ప్రసంగిస్తారు.కావున అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని మాదిగ జాతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆగస్ట్ 1 న సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పింది.తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రస్తుత నోటిఫికేషన్లకు కూడా వాటిని వర్తింపజేస్తామని అవసరం అయితే ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణను నేటికీ అమలులోకి తీసుకురాలేదు.గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకుడిగా సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి అమలు చేస్తానని అసెంబ్లీలో మాట ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఎదురు చూశామని,ఒక కమిటీ వేసి పంజాబ్ తమిళనాడు లో అధ్యయనం చేసి రిపోర్ట్స్ తెప్పించుకొని వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు వస్తామని చెప్పారు. రెండు నెలలుగా వేచి చూశాం ఇప్పటికీ ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురాలేదు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ లేకుండా 11062 ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడు.ఇది మాదిగ జాతిని నమ్మించి మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.మా మాదిగ మంత్రి దామోదర రాజనర్సింహను పక్కనే పెట్టుకొని డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను భ్రమల్లో పెట్టిమోసం చేసినట్లే కదా అని అన్నారు.డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారు 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయి. డీఎస్సీ ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ ఎందుకు అమలు చేయలేదు.2000 సం.లో ఉమ్మడి రిజర్వేషన్ స్థానంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సాధించుకున్నాం కనుక ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చింది.2004 లో ఎస్సీ వర్గీకరణను సుప్రీం కోర్టు రద్దు చేస్తే తిరిగి మళ్ళీ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానం వెంటనే అమలులోకి వచ్చింది కదా మరి నేడు 2024 లో సుప్రీం కోర్టు గత 2004 లో తీర్పును రద్దు చేస్తే మళ్ళీ ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలులోకి రావాలి కదా ఎందుకు అమలులోకి తీసుకురావడం లేదన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ ప్రస్తుతం అమలులో ఉన్నట్లే కదా...కానీ రేవంత్ రెడ్డి, మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజు మాటలు విని మాదిగలకు అన్యాయం చేయాలని రేవంత్ చూస్తున్నారు.11062 ఉద్యోగాల్లో ఎస్సీ ఉద్యోగాలు మాలలకు దోచి పెట్టేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యాడు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ జాప్యం కావడం వెనుక ఖర్గే, కొప్పుల రాజు,భట్టి,మాల ఎమ్మెల్యేల ఒత్తిడి రేవంత్ రెడ్డి మీద ఉన్నది.ఎస్సీ వర్గీకరణ ప్రకారం డీఎస్సీ లో ఉన్న 11062 ఉద్యోగాల్లో సుమారు 1200 ఉద్యోగాలు మాదిగలకు రావాలి కానీ మూడు నాలుగు వందలు కూడా వచ్చే పరిస్థితి లేదు.ఇంత ఘోరమైన అన్యాయానికి కారకుడు రేవంత్ రెడ్డే నీట్ ద్వారా మెడికల్ సీట్ల భర్తీ జరుగుతుంది.అక్కడ కూడా మాకు తీవ్ర అన్యాయమే జరుగుతుంది.సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఇంకా అన్యాయం చేయడం దారుణం మేము రోడ్డుకెక్కే పరిస్థితి రాదని అనుకున్నాం కానీ రేవంత్ రెడ్డి వల్లే రోడ్డు మీదకు రాబోతున్నామని సమావేశంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు పరికి కొర్నేలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోట్ల నరేష్,ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలెపాక అరుణ్, శ్యామ్,ప్రశాంత్, వినయ్ కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి శుక్రవారం రోజున ఆత్మకూరు(ఎం) ఎంపీడీవో కార్యాలయం మరియు కస్తూర్బా స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాములు నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన

**-ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**



**తరంగాలు/ పరకాల** శుక్రవారం రోజున పరకాల వాస్తవ్యుడు అజిజ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి వారితో పాటు కార్యక్రమంలో మాజి మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అలీ, యువజన నాయకులు శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**-50 కిలోల బియ్యం అందజేసిన కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :** నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నెక్కొండ గ్రామ పంచాయితీ కార్మికుడు ఈదునూరి జంపయ్య కుటుంబాన్ని నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా జంపయ్య దశదిన కర్మ కార్యక్రమానికి 50 కిలోల బియ్యం మృతుని కుమారుడు ఈదునూరి రమేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఈదునూరి వెంకన్న, నెక్కొండ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు,నాయకులు వడ్డూరి సంపత్,ఈదునూరి శ్రీనాథ్,ఈదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్:** చెన్నూర్ మండలంలో విధులు నిర్వర్తించి ఎంతో సేవలు అందించి తదుపరి బదిలీలలో భాగంగా భీమారం మండలానికి నూతన ఎస్ఐ గా భాద్యతలు చేపట్టిన ఎస్సై శ్వేత ను మున్నూరు కాపు సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కి బోకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.చెన్నూర్ లో ఎన్నో రకాల ప్రత్యేక కార్యక్రమాలు, చేసి యువతకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటానికి పలు కార్యక్రమాలు చేపట్టి ఎంతో సేవలు అందించిన శ్వేతకి మున్నూరు కాపు చెన్నూరు మండల అధ్యక్షుల ఆధ్యర్యంలో ఘనంగా సన్మానంచారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్నూరు కాపు మండల అధ్యక్షులు శాట్లపల్లి శ్రీధర్ పటేల్, తడకల మహేష్ పటేల్, పిరిసింగుల తిరుపతి పటేల్, ఎతిరజు శ్రవణ్ పటేల్, నీలం శేకర్ పటేల్, తుపాకుల సంతోష్ పటేల్, సుంకరి అనిల్ పటేల్, మున్నూరు కాపు,పలువురు,నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో చిల్లర కాంటాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**



**తరంగాలు/ పరకాల** డివిజన్ పరిధిలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో చిల్లర వ్యాపారస్తులు మధ్య దళారులు రైతుల వద్ద ఆనధికారంగా కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తప్పవని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇతర జిల్లాల నుండి వచ్చే చిల్లర వ్యాపారస్తులు ట్రాలీలు, ఎలక్ట్రికల్ కాంటాలతో గ్రామాలు తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మార్కెట్ సిబ్బందిని గ్రామాలలో తనిఖీలు చేస్తూ నిర్వహిస్తామన్నారు. స్థానిక మార్కెట్ కు చెందిన అడ్తీదారులు, ఇతర చిల్లర వ్యాపారస్తులు కానీ ఇలాంటి కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పండించిన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి తగిన రేటుకి విక్రయించుకోవాలని కోరుచున్నాము.

## అయోడిన్ లోపల గురించి అవగాహన సదస్సు



**తరంగాలు/ నడికూడ** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో డిఎంహెచ్ ఓ డా.లలిత దేవి, మండల మెడికల్ ఆఫీసర్ డా. స్వాతి ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రాయపర్తి సబ్ సెంటర్ లో నడికూడ మెడికల్ ఆఫీసర్ డా.సిరికొండ అనూహ్య ఆధ్వర్యంలో అయోడిన్ లోపల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డా.అనూహ్య మాట్లాడుతూ ఉప్పులో అయోడిన్ శాతం ఎంత ఉందో పరీక్ష చేశామని, రోజుకు ప్రతి మానవునికి వయస్సుకు తగినంత కన్న ఎక్కువైన, తక్కువైన తీసుకుంటే ఇబ్బందుల గురించి వాటితో పాటు అయోడిన్ లోపము వలన వచ్చు స్థితిని హైపో థైరాయిడిజం అంటారు. హైపో థైరాయిడిజంతో బాధపడే స్త్రీలు ముఖ్యముగా బరువు పెరగడం, చర్మం పొడిబారడం, జుట్టు రాలటం, ఋతుక్రమం తప్పటం, గర్భం ధరించలేకపోవటం, చురుకుగా పనిచేయలేకపోవటం లాంటి సమస్యలకు గురి అవుతారు. బుద్ధి మాంద్యం గల సంతానం పుట్టే అవకాశం ఉంటుంది అని డాక్టర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశ వర్కర్లు సునీత, శారద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ మరమత్తులు



**తరంగాలు/ నడికూడ** పరకాల నియోజకవర్గ కేంద్రంలో నడికూడ మండలంలో 8, 9 వ వార్డులో ని పైపులైన్ కూడుక పోవడం వలన త్రాగునీరు కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బంది పరిస్థితిలో ఉండగా సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ చేతన్ రెడ్డి,కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, మాజీ ఉపసర్పంచ్ కిన్నరమని, గుడిసెలు రంజిత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**-పైపులైన్ పనులు చేపిస్తున్న మాజీ సర్పంచ్**

## తల్లాడ మండల విద్యుత్ ఆఫీసర్ల నిర్లక్ష్యం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తల్లాడ :** అన్నారు గూడెం గ్రామంలో సాయంత్రం ఐదు గంటల నుండి తెల్లవారుజామున 5:00 వరకు దాదాపుగా 10 15 సార్లు కరెంటు పోతుందనీ,ఈ విషయమై ఏఈ కి తెలియజేశాం.కానీ ఇలాంటి మార్పు లేదు ప్రతిరోజు ఇదే తంతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ఏదైతే 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఇచ్చిందో, దాని బదనాం చేయాలని కొంతమంది అధికారులు చూస్తున్నారు. ఇది కరెక్ట్ అయిన పద్ధతి కాదు, ఈ విషయంపై సంబంధిత జిల్లా ఎపి దృష్టి కూడా తీసుకెళ్తాం.ఏదోలే అని ఊరుకుంటామని అనుకోకండి. గ్రామంలో జ్వరాల బారిన పదినవారు చాలామంది ఉన్నారు. వారికి ఆరోగ్యానికి గాలి అవసరం, ఎన్నిసార్లు కరెంటు పోతే సహించేది లేదు. వారందరినీ తీసుకుని పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని గ్రామ ప్రజలు కరెంటు అధికారులు హెచ్చరించారు.

## రైతులు ఎవరు అధైర్య పడకండి ఇది రైతు ప్రభుత్వం

-బత్తుల లక్ష్మారెడ్డి





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మరియు మిర్యాలగూడ మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన విపరీత నష్టంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ నేపథ్యంలో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తమ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారులతో కలసి పంట పొలాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. పంట నష్టాన్ని పరిశీలించిన అనంతరం, ఆయా ప్రాంతాల్లో రైతులను పరామర్శిస్తూ వారికి తగిన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రైతులెవ్వరూ అధైర్య పడకండి. ఇది రైతు ప్రభుత్వం. అన్నం పెట్టే రైతన్నకు మేము ఎల్లప్పుడూ అండగా నిలుస్తాము, అని హృదయపూర్వకంగా తెలిపారు. శాసనసభ్యుల పర్యటన రైతులు, గ్రామస్తులకు ఆశావాహంగా మారింది. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు, గ్రామీణుల సమస్యలను సమర్ధవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నారు.

## బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా ఎంపీ వద్దిరాజు నియమాకం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

బొగ్గు,గనుల శాఖ సంప్రదింపులు శాఖ సభ్యునిగా ఎంపీ వద్దు రాజును ఎన్నిక చేశారు.ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే

## నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగులకు శుభవార్త




తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-

నెక్కొండ టిజి (ఎస్ ఆర్ టి సి) నర్సంపేట డిపో రేపు వికలాంగులకు బస్సు పాస్ రెన్యువల్ చేయుటకు ఉదయం 8:30 నుండి నుండి1:00 వరకు నెక్కొండ బస్టాండ్ లో క్యాంపు నిర్వహిస్తున్నారు. కావున వికలాంగులు అందరు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో,50 రూపాయలు తీసుకొని తప్పకుండా రాగలరు. మహిళా వికలాంగులు కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోగలరు డీలక్స్ బస్సులో హాఫ్ టికెట్ పట్టణ ప్రాంతంలో ఉచిత ప్రయాణం కలదు.సంప్రదించగల ఫోన్ నెంబర్.9989038476.

## తెలంగాణా ఉద్యమనేత కోదండరాం ను సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

తెలంగాణా ఉద్యమ నేత,శాసన మండలి (ఎమ్మెల్సీ)సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ పర్యటన కు వచ్చిన కోదండరాం మండల పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల ఆయనను దేవాలయం వద్ద ఘన స్వాగతం పలికి,శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,బానోత్ బాలాజీ,బాదర్ల జోషి,కామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి..





**-పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్స్ ను స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి,**

**-రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి,**

తరంగాలు/ పరకాల

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలో బస్టాండ్ కూడలి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్



పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, ఎండి ఇస్మాయిల్, బొచ్చు ఈశ్వర్, గణేష్, పవన్ కుమార్, అభిషేక్, సాయి తేజ, రాజేష్, సిద్దు, చింటూ, రమేష్, సందీప్, రాజ్ కుమార్, అనూష, ప్రవళిక, అంజలి, శిరీష, మానస, భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బజాజ్ ఫైనాన్స్ ఆఫీస్ ఉద్యోగుల దౌర్జన్యం

**-కస్టమర్ తో దురుసుగా మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించిన ఫైనాన్స్ ప్రొఫెషనల్ ఎస్కే మీరా**






తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్నటువంటి బజాజ్ ఫైనాన్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీసుకు ఒక ప్రముఖ వ్యక్తి వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని గురించి అడుగుతున్న సందర్భంలో అక్కడ పనిచేస్తున్న బజాజ్ ఫైనాన్స్ ప్రొఫెషనల్ లోన్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎస్.కె మీర చాలా దురుసుగా అహంకారంగా అవమానపరిచేటట్టుగా ప్రవర్తించాడు. ఆఫీసుకు వెళితే సావదానంగా విని ప్రతిస్పందించాల్సినటువంటి ఎగ్జిక్యూటివ్ దానికి భిన్నంగా తన ఇష్టానారంగా భీభత్సంగా ఒక వీధి రౌడీ లాగా పోదాం పా పోలీస్ స్టేషన్ కి చూసుకుందాం మీ లెక్కెంత మీరంతా మీరేం చేస్తారో చేసుకోండి తదితర మాటలతో నానా రభస చేశాడు.లోన్ విషయంలో అక్కడ ఉన్నటువంటి సిబ్బంది తప్పుగా చేయటం వల్ల ఆ వ్యక్తికి లోను క్లియర్ కాకుండా 40000 రూపాయలు పెండింగ్ ఉండటంతో దానికి వడ్డీతో సహా ఒక రెండు మూడు నెలల నుంచి కట్ట వలసిందిగా అని మెసేజ్లు రూపంలో రావటం వల్ల ఆ వ్యక్తి అప్రమత్తమై నేను మొత్తం లోనుని క్లియర్ చేశాను కదా ? మళ్లీ ఈ మెసేజ్ ఎట్లా వచ్చిందని అడగగా దానికి సమాధానం చెప్పాల్సింది పోయి నాకు సంబంధం లేదు మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి నేను మీకు లోన్ శాంక్షన్ చేయలేదు. అసలు మీరు ఎవరో నాకు తెలియదు అని అన్నారు. ఇక చేసేది ఏమీ లేక ఆ వ్యక్తి డయల్ 100 కు ఫోన్ చేసి తనకు జరిగినటువంటి అవమానాన్ని చెప్పారు.అదే విధంగా మీడియా కి కూడా సమాచారాన్ని అందించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మీడియా ప్రతినిధులు కెమెరామాన్లు అందరూ వచ్చి సదరు వ్యక్తి తో మాట్లాడగా మొదట దుందుర్సగా ఉండి తరువాత తెలుసుకొని మీడియా పోలీసులని కొంచెం తగ్గి అయిందేదో అయింది అని క్షమించండి అని చెప్పాడు. కాబట్టి ఇటువంటి ఆఫీసులు ప్రజల యొక్క లోను విషయాలను వారు సరిగా సమాధానం చెప్పకుండా దౌర్జన్యం చేసి నానా విధాలుగా బాధ పెడుతున్నారు. కస్టమర్ ని గౌరవించాల్సింది పోయి అవమానించి భయపెట్టి వీరు డ్యూటీని నిర్వర్తిస్తున్నారు. ఒక ఇది ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది. కాబట్టి మీడియా పోలీసులకి తెలియజేశారు. అదే ఒక సాధారణ వ్యక్తికి జరిగితే వారికి ఎవరూ తెలియదు కాబట్టి మీరు ఏమైనా చేస్తారు అనే భావన కలుగుతున్నది.ఆ ఆఫీసులో అసలు వాళ్లు ఆఫీసు వాళ్ళు లాగా లేరు వాళ్లు రౌడీ లాగా ఉన్నారు. కాబట్టి బజాజ్ ఫైనాన్స్ ఆఫీసు పనితీరు చాలా దారుణంగా ఉన్నది . ఇది ఈ విషయము ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది . కాబట్టి బయటపడ్డది .మరి తెలియకుండా ఎంతమందికి ఈ విధమైనటువంటి అవమానాలు చిత్కారాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయో తెలియదు కాబట్టి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరు. ప్రభుత్వము కూడా ప్రైవేటు ఫైనాన్స్ ఆఫీసులు దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# బోడెపూడి రాజా పుట్టినరోజు వేడుకలు

**-బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం**

**-తల సేమియా పిల్లల కోసం రక్తదాన కార్యక్రమం**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో గురువారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి రాజా పుట్టినరోజు తో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదాన శిబిరం,3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఘనంగా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్,ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్,కాంగ్రెస్ జిల్లా నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ ఎండి ముస్తఫా పాల్గొన్నారు.హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి, బోడెపుడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడేపూడి రాజా డాన్స్ చేసి ప్రజలను ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మా బోర్డు ఎప్పుడు ఇంట్రెస్ట్ ద్వారా ఇంకా అనేకమైన కార్యాలు మేము ముందుకు తీసుకెళ్తామని బోడెపుడి రాజా తెలియజేశారు. కార్యక్రమంలో బోడెపూడి ట్రస్ట్ యూత్ పాల్గొన్నారు.

# ప్రతి నెల 30న పౌర హక్కుల రోజును జరపాలి..

**-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్.**



తరంగాలు/ పరకాల

ప్రతి నెల 30 న పౌరహక్కుల రోజుని జరపాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ పరకాల పట్టణ కార్యదర్శి అంబాల రవీందర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వా ఏర్పడ్డ నాటి నుండి ఎస్సీ, ఎస్టీలపై అనేక రకాల వివక్షత రూపాలు కొనసాగుతూనే ఉన్నాయి. అని ప్రభుత్వాలు అధికారులు జరుగుతున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న భారత రాజ్యాంగం పట్ల పౌరుని యొక్క హక్కుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల కులాల పేరుతో, మతాల పేరుతో ఒక మనిషిని ఒక మనిషి విమర్శించే పరిస్థితులు కులం పేరుతో దాడులు కులం పేరుతో గ్రామ బహిష్కరణలు ప్రేమ వివాహాలు చేసుకుంటే కులం తక్కువ వాడని హత్యలు దళిత మహిళలపై అత్యాచారాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. కావున భారత రాజ్యాంగంలోని 14వ అధికరణ ప్రకారం అందరు సమానులే అన్న ఆలోచనలు తీసుకురావాలి ప్రతినెల సివిల్ రైట్ రోజును, పౌరహక్కుల దినాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో జరగకపోవడం గ్రామాలలో ఉన్న ప్రజలు అందరు సమాన మే అనే భావన లేకపోవడం వల్ల ఎక్కువ తక్కువ అనే పేరుతో ఇంకా అనేక రాజకీయ ప్రలోభాలకు గురి అయ్యి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని అవమానపరచుకునే పరిస్థితిలు ఎదురవుతున్నాయి. కాబట్టి పరకాల టౌన్ పరకాల మండలలోని గ్రామాలలో ప్రతినెల 30న అధికారికంగా అధికారులే జరపాల్సిన అవసరం ఉన్న జరపక లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు జరుగుతున్నాయని చెప్పేసి అని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఇలాంటివి జరుగుతున్న అధికారులు మనిషి మనిషిని సమానంగా చూసే పరిస్థితులను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, పట్టణ అధ్యక్షుడు దోర్నాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్,స్టాల్స్ లను సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ,జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు. జిల్లాలోని జాఫర్ బావి,ఖమ్మం ఖిల్లా,లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి,వైరా లేక్,పాలేరు రిజర్వాయర్, బోటింగ్, నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం,కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు. గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు,విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను,ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్,డిఆర్డీవో సన్యాసయ్య,డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డి సి సి వ్యాఖ్యానాలను ఖండించిన బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..




తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం మిర్యాలగూడ నందు నిర్వహించిన మీడియా విలేకరుల సమావేశములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను బీ ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.. నిన్న నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసన సభ్యులు అయిన గుంటకండ్ల జగదీష్ రెడ్డి పై మరియు ఇతర బీ ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యుల పై అనుచిత వ్యాఖ్యానాలు చేయడ0 వెనకాల కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హస్తం ఉన్నదని, ఇటువంటి ఆడంగి రాజకీయాలు చేయడం ద్వారా కోమటిరెడ్డి వెంకట రెడ్డి నీచ రాజకీయాలకు ఒడిగట్టడం సబబు కాదని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకాలు తీసుకొచ్చి సాగు నీరు అందించడమే కాకుండా ఫ్లోరైడ్ మహమ్మరిని పూర్తిగా పారదోళడానికి తెలంగాణ ప్రదమ ముఖ్యమంత్రి మరియు నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి నివిస్మరించారనిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉద్దేశపూర్వకంగానే ప్రజల దృష్టిని మరలించడానికి తమ నాయకుల ద్వారా ప్రతిపక్ష పార్టీల నాయకులపై అసందర్భ అనుచిత వ్యాఖ్యానాలు చేయించి కాలం గడపాలని చూడడం విడ్డూరం. లిమాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ లో చేసిన అభివృద్ధికి పోటీపడి ప్రజల మెప్పు పొందాల్సిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు చిల్లర రాజకీయాల ద్వారా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వారి ఇటువంటి చర్యలను బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదాని ప్రజాక్షేత్రంలో పాలక పార్టీ యొక్క దిగజారుడు రాజకీయాలను ఎండగడతామని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, ధీరావత్ రవి నాయక్ నాయకులు ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, సాధినేని శ్రీనివాస రావు, మాలావత్ రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ధీరావత్ పాచ్చు నాయక్, మాలావత్ బాలశంకర్ నాయక్, వా0కుడోతు రవీందర్ నాయక్, దస్రు నాయక్, రమావత్ వినోద నాయక్, వా0కుడోతు రమేష్ నాయక్, రవి నాయక్, షేక్ ఫయాజ్, పున్నా నాయక్, రమేష్ నాయక్, ఏడుకొండలు, జెట్టి లింగయ్య, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, కే. సైదులు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలు పరిహారం ఇవ్వాలి

**-పంట పొలాలను పరిశీలించిన జూలకంటి రంగారెడ్డి**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కేజిఆర్ కాలనీ, దిలావర్ పూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో అకాల వర్షంతో నేలకొరిగిన పంట పొలాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ఎకరాకు 30వేలు ఆర్థిక సాయం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలన్నారు. రైతులను ఆదుకొని ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, జిల్లా నాయకులు వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, మండల నాయకులు కోటిరెడ్డి, దయానంద్, ధీరవత్ శ్రీను నాయక్, మట్టయ్య, రైతులు పీక్య, శేఖర్ రెడ్డి, వాగ్య ,హన్మ, చిన్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఫ్ సమావేశంలో పాల్గొన్న మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్




తరంగాలు -నర్సింహుల పేట

శుక్రవారం టీపీటీఫ్ నర్సింహులపేట మండల శాఖ సమావేశం స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నర్సింహుల పేట మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీపీటీఫ్ మండల అధ్యక్షుడు వై క్రాంతి కుమార్ మాట్లాడుతూ మన మండలంలో ఎంఈఓ డిప్యూటేషన్ ల గురించి వివిధ ఉపాధ్యాయ సంఘాలతో తేదీ 22-10-2024 నాడు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉన్న తరగతుల కంటే అదనంగా ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల నుండి ఉపాధ్యాయులు అవసరం ఉన్న పాఠశాలలకు, ఏకోపాధ్యాయ పాఠశాలల కు కేటాయించామని కోరినప్పటికీ పట్టించుకోకుండా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాకుండా కొంతమంది ఉపాధ్యాయుల కోరిక మేరకు డిప్యూటేషన్లకు సంబంధించిన ప్రపోజల్స్ ను తయారుచేసి డి ఈ ఓ కార్యాలయానికి పంపడం జరిగింది. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు సూచనలు చేసినప్పటికిని వాటిని పరిగణలోకి తీసుకోకుండా వ్యవహరించడం జరిగింది. కావున డీఈఓ కార్యాలయానికి పంపిన డిప్యూటేషన్ అభ్యర్థనలను పున సమీక్షించాలని కోరడం జరిగింది. ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,యాకన్న ,నరసింహరావు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీజ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :

పెద్ద కొర్పోల్ గ్రామ వాస్తవ్యులు పాము చంద్రయ్య, మండే నర్సయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో 45000,38000 రూపాయల చెక్కులను నెక్కొండ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు లక్ష్మణ్, పెద్దకర్పూల్ గ్రామ ఎంపిటిసి కర్ర సుకన్య - చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి యాదగిరి, సాంబయ్య,రాములు,వెంకటేశ్వర్లు,రామచంద్రు, కోరే యాదగిరి, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని ఉదయభాను ని కలిసిన విజయవాడ జనసైనికులు



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో

జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ నగరం లోని పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు. విజయవాడలోని వారి గృహం నందు కలిసి జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియామితులైనందుకు శుభాభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ జిల్లాలో సామినేని ఉదయభాను ని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని, సామినేని ఉదయభాను సారధ్యంలో నగరంలో ప్రతి డివిజన్ నందు జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు విజయవాడ నగర కార్పొరేషన్ 9వ డివిజన్ జనసేన నాయకులు రావి సౌజన్య , రావి శ్రీనివాస్ ,2వ డివిజన్ గుణదల జెట్టి రాము విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, రామవరప్పాడు గ్రామ అధ్యక్షులు రత్న నాగేశ్వరరావు మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# లింగాల గ్రామ మున్నేరు ఒడ్డున ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం

**-వత్సవాయి మండల ఎమ్మార్వో**

తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో



వత్సవాయి మండలం.. లింగాల గ్రామ మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో సిపిడబ్ల్యూఎస్ ( గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా) పథకం ద్వారా వత్సవాయి మండలం లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయబడుతున్నది. ఆం.ప్ర వాల్టా చట్టం 2002 నిబంధనలు అనుసరించి సిపిడబ్ల్యూఎస్ పరిధిలో ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం. అక్కడ ఉచిత ఇసుక పథకం లో భాగంగా కొంతమంది వ్యక్తులు ఇసుక తరలించుచున్నారని , ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వకం వలన గ్రామీణ మంచినీటి సరఫరా కు అంతరాయం కలుగునని , గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థ అధికారులు ఆందోళన చెందుతూ , అక్కడ త్రవ్వకాలు ఆపించవలసినదిగా కోరియున్నారు.కావున వత్సవాయి మండల ప్రజలకు తెలియ చేయునది ఏమనగా , వాల్టా చట్ట పరిధిలోకి వచ్చే ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వటం చట్ట విరుద్ధం అని తెలియ చేయటమైనది.

వత్సవాయి మండల తహసీల్దార్

# ధర్మం సమాజ్ పార్టీ, కార్యకర్తల మహా సమ్మేళనం విజయవంతం చేయండి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 90% బిసి ఎస్సీ ఎస్టి పిడిత ప్రజానీకం కోసం వారి ఆత్మ గౌరవం,అధికారం కోసం, అగ్ర వర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ స్థాపించడం జరిగింది, పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్ కొరకు ధర్మసమాజ్ పార్టీ కార్యక్రమాన్ని నెల 3 తేదీన హైదరాబాదులో ఆదిభట్ల లో ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు విద్యావంతులు రాజ్యాంగ ప్రేమికులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కోకన్వీనర్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లయ్య మహారాజ్, వెంకటేష్,కళ్యాణ్,నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలి అనుకుంటున్నారా!

**-ఈ కొత్త బిచ్చగాళ్లకు అయ్యే పనేనా!**

**-అధికారం ఉంది కదా.. అని ఇష్టం వచ్చినట్లు చెలరేగితే.. భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తారు**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతుండడంతో క్రియాశీలకంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులపై తప్పుడు కేసులు బనాయింపు కేసుల పేరిట భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటే.. మీ పొరపాటే.. బిఆర్ఎస్ పార్టీకి కేసులు.. పోలీస్ స్టేషన్లు కొత్తేమీ కాదు.స్వామి మాలలో ఉన్న వ్యక్తిని ఎవరి ప్రోద్బలంతో ప్రైవేట్ వెహికల్ లో పెంట్యాల పుల్లయ్య ని అత్యవసరంగా అరెస్టు చేయాల్సి వచ్చిందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు,పోలీసు ఉన్నతాధికారులు హుందాతనంతో పని చేయాలి.. ఎవరి మెప్పు కోసమో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులతో మీ అధికారాన్ని చూపిస్తే .. భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు.. తస్మాత్ జాగ్రత్త..!!ఖమ్మం జిల్లా ప్రగతికి ముగ్గురు మంత్రులు అభివృద్ధిలో పోటీ పడతారు అనుకుంటే.. కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెట్టడం లోనే పోటీ చూపిస్తున్నారు.నాడు ప్రతిపక్ష నాయకుడిగా భట్టి విక్రమార్క రాష్ట్రంలో ఎంత స్వేచ్ఛ అనుభవించారో.. తెలంగాణ సమాజానికి తెలియదా..?6 గ్యారెంటి పథకాలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే.. పాలేరు, ఖమ్మం & మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులపై కక్ష సాధింపులు మొదలుపెట్టారు.కొత్త పథకాలు ఏవైనా పైలెట్ ప్రాజెక్టు మధిర నియోజకవర్గంలోనే అంటూనే.. ప్రతిపక్ష నాయకుల పై కేసులు పెట్టడం కూడా పైలెట్ ప్రాజెక్టు గా కొనసాగిస్తున్నారా..? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలి.ఉపముఖ్యమంత్రి ప్రధాన అనుచరులు రైతు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించినప్పుడు.. విద్యుత్ ఘాతంతో చనిపోయిన రైతుకు మద్దతుగా నిలిచినందుకు చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పై అక్రమ కేసు బనాయిస్తారా..? ఇదెక్కడి న్యాయం..! ప్రజల పక్షాన పోరాడే స్వేచ్ఛ ప్రతిపక్షానికి లేదా.?డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న తన నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదు.?విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి.. వెంటనే వారి శాఖ ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి.ప్రజావ్యతిరేకతతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతును నొక్కి రాజ్యమేలాలి అనుకుంటున్నారు.. ఇలా అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు రాష్ట్రంలో అధికారంలో ఉండే అవకాశం లేదు.. ప్రజలు రోడ్లపై నిలదీసి తరుముతారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారు.. అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ప్రజలు చీదరించుకునే స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం.ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మధిర నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నేతల తీరును తీవ్రంగా ఖండించారు.. అధికారం పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసు వ్యవస్థ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే... భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజావ్యతిరేకత కూడబెట్టుకున్న తీరుతో మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రజలతో మమేకమవుతున్న విధానాలతో తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే.. పాలేరు, ఖమ్మం,మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ పోలీసులకు ఫ్రెండ్లీ పోలీస్ గా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కేసీఆర్ వారి కీర్తిని పెంచే విధంగా పాలనను కొనసాగించారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ పార్టీ నాయకులు పోలీసులను తప్పుడు కేసులకు ప్రోత్సహిస్తూ... జిల్లాలో ఎప్పుడు లేని నూతన సంస్కృతికి తెరలేపుతున్నారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదు..? విచారణలో నిజాలు తేలినప్పటికీ చనిపోయిన రైతు పొలానికి ఇప్పటికీ హద్దులు పెట్టలేదు. అలాగే విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి.. వెంటనే ఆ శాఖ ద్వారా చనిపోయిన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి అని తమ పార్టీ ద్వారా వారు డిమాండ్ చేశారు.కేసు వివరాలను అడిగి తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారి పోలీస్ కమిషనర్ కి ఫోన్ చేస్తే... కనీసం స్పందించరా...? ఎవరికి కనుసైగల్లో పోలీసు వ్యవస్థ పని చేస్తుందో తెలుస్తుంది.ఇల్లందు టౌన్ ఎస్సై యూనిఫామ్ వేసుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాళ్లపై పడడం సిగ్గుచేటు..!! యావత్ పోలీస్ వ్యవస్థ తలదించుకోవాల్సిన నీచమైన చర్య కాదా.?ఎవరికి ఊడిగం చేస్తున్నారు.. ఎవరికి అధికారం శాశ్వతం కాదు.. ప్రజలు కష్టపడ్డ సొమ్ముతో జీతాలు వస్తున్నాయి అనే విషయాన్ని మర్చిపోవద్దు.. ఎవరెన్ని ఒత్తులు చేసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతాధికారులకు పట్టిన గతి మీకు పడుతుంది తస్మాత్ జాగ్రత్త,కాంగ్రెస్ పార్టీ నాయకుల అడుగులకు మడుగులు అంటుతున్న అధికారులు హుందాతనంతో వివరించే అధికారులను చూసి నేర్చుకోవాలని హితవు పలుకుతున్నాం అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తెలంగాణ ఉద్యమకారులు, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,లీగల్ సెల్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ 75 సంవత్సరాలుగా

# దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది

**-డాక్టర్ ఖలీద్**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) గత 75 సంవత్సరాలుగా మన దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది.జెఐహెచ్ పేదలు,నిరుపేదలకు సహాయం చేయడం,విధవరాలుకు ఆర్థిక సహాయం అందించడం,అనాథలు నిరుపేద పిల్లలకు విద్యా సహాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు.తెలంగాణలో,జెఐహెచ్ క్లినిక్లు మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను నడుపుతోంది.అక్కడ నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తోంది అదనంగా,పేద విద్యార్థులకు సాంకేతిక విద్యా సహాయం ఉచిత కంప్యూటర్ విద్యను అందించేందుకు వివిధ ప్రాంతాలలో కంప్యూటర్ కేంద్రాలను నడుపుతోంది.ఈ సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా, జెఐహెచ్ సమాజంలో సత్యం,ధర్మం,శాంతి సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక దుష్ప్రవర్తనలను నిర్మూలించడానికి కట్టుబడి ఉంది. జెఐహెచ్ తరచుగా మానవాళిని సరైన మార్గం వైపు నడిపించేందుకు కృషి చేస్తోంది. ప్రత్యేకంగా అణగారిన వెనుకబడిన సమాజాల కోసం సామాజిక సమానత్వం సాధించడానికి కృషి చేస్తోంది.తెలంగాణ ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెరుగైన పరిపాలన విధానాలను ఆశించి ఎన్నుకున్నారు.మైనారిటీలు, ప్రత్యేకించి,ఈ ప్రభుత్వం వారికి మాత్రమే కాకుండా ఎస్సీ ఎస్టీ కులాల పట్ల కూడా న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు. అయితే, ప్రభుత్వ సంస్థల్లో ముస్లిం ప్రతినిధులు తక్కువగా ఉండటం, చట్టం శాంతి భద్రత దెబ్బతినటం, నిరుద్యోగం పెరుగుతున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.ఖమ్మం జిల్లాలో జరిగిన వరదలో ఆస్తులు ప్రాణాలు నష్టపోయాయి. జెఐహెచ్ నాయకత్వం కార్యకర్తలు ఖమ్మం ప్రాంతంలో తక్షణమే స్పందించి,వరద భారీ వర్షాల వల్ల ప్రభావితమైన నివాసితులకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మా బృందం సుమారు 5,000 వరద బాధితులను పరిశీలించింది. అనంతరం,మేము రేషన్ కిట్లు,ఆహార ప్యాకెట్లను,పాత్రలు,మంచాలు మెట్లు వంటి గృహవసతుల వస్తువులను పంపిణీ చేశాం.తమ ఇళ్లు పాడైన బాధితులకు నివాస వసతి కూడా అందించాము.ప్రభావిత వ్యాపారాలకు మేము తిరిగి పునఃప్రారంభం చేసుకునేందుకు సహాయం చేస్తున్నాము.అదనంగా,మేము బాధితులలో కొన్ని వ్యక్తులకు వీల్ అందించాలనుకుంటున్నాము.చైర్లు ఇ-రిక్షాలను హైదరాబాద్ అభివృద్ధి సంస్థ (హైడ్రా) ఇటీవల జలాశయాల చుట్టూ అనధికారిక నిర్మాణాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన కూల్చివేతలు ప్రజల్లో ఆందోళన కోపాన్ని కలిగించాయి. సరస్సులు,నాళాలు ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో ప్రభుత్వం హక్కు కలిగి ఉన్నప్పటికీ,పేద నివాసితుల పట్ల సానుకూల దృక్కోణం తీసుకోవాలని,ప్రజలకు హాని కలిగించకుండా ఉండాలని జెఐహెచ్ కోరుతోంది.మెదక్ లో ఇటీవల జరిగిన మత పరమైన ఉద్రిక్తతల తరువాత,అసిఫాబాద్ జిల్లా జైనూరు పట్టణంలో మసీదులను లక్ష్యంగా చేసుకుని,పవిత్ర ఖురాన్ను అవమానపరిచిన సంఘటనలు, ముస్లింల వ్యాపారాలు ఆస్తులను నాశనం చేయడం జరగడం బాధాకరం.అదే మతతత్వ శక్తులు సికింద్రాబాద్ జహీరాబాద్ ప్రాంతాలలో ఆందోళనలను వ్యాప్తి చేస్తున్నారు.ఇలాంటి మతపరమైన సంఘటనలు జరగకూడదు.పూర్వపు ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా జరిగాయి.తెలంగాణ పోలీసులు శాంతి సామరస్యాన్ని పరిరక్షించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని,శాంతి భద్రతను కాపాడడంలో మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాము. 2024 వక్ఫ్ (సవరణ)బిల్లుపై జెఐహెచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.వక్ఫ్ ఆస్తుల స్వాయత్తతను సక్రమమైన నిర్వహణను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఈ సవరణలకు ఉందని నమ్ముతుంది.ఈ బిల్లు మైనారిటీలకు రాజ్యాంగంలో హామీ ఇచ్చిన హక్కులకు సవాలు చేస్తోంది దేశవ్యాప్తంగా వక్ఫ్ సంస్థల స్వేచ్ఛ స్వతంత్రతను దెబ్బతీయవచ్చు.కేంద్రంలో కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకించడం సరిగ్గా చేసిందని జెఐహెచ్ ప్రశంసిస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను ఆక్రమణ దుర్వినియోగం నుండి రక్షించడంలో దృఢమైన వైఖరి తీసుకోవాలని కోరుతోంది.తెలంగాణ ప్రభుత్వం పై చెప్పిన సమస్యలను తీవ్రంగా పరిగణించాలి.ఈ సందర్భంలో,జెఐహెచ్ జర్నలిస్టుల వర్గాన్ని సమాజ నిర్మాణంలో మత సామరస్యాన్ని కాపాడడంలో కల్పిత వార్తలు పుకార్లను తొలగించడంలో వారి పూర్తి పాత్రను పోషించాల్సిందిగా కోరుతోంది.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం పని చేయవచ్చుని అన్నారు.ఈ పత్రిక సమావేశంలో జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ హైదరాబాద్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ముబషీర్ అహ్మద్, రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా,జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్,నిజాముద్దీన్,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు ఎస్సై మురళీధర్ రాజ్ అవగాహన





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. కేసముద్రంలోని పెనుగొండ రోడ్డులో వాహనాల చెకింగ్ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా సంబంధిత వాహన డాక్యుమెంట్లను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు.మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపవద్దని కోరారు.ఎ మరియు నెంబర్ ప్లేటు లేకుండా వాహనాన్ని నడపవద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు.రోడ్డుపై విచ్చలవిడిగా రాష్ డ్రైవింగ్ చేయవద్దని,రాష్ డ్రైవింగ్ తో వారు మాత్రమే ప్రమాదానికి గురి అవ్వడమే కాకుండా ఎదుటివారిని కూడా గురిచేస్తారని తెలిపారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించి జీవితం సుఖమయం అవుతుందని,ఎవరు కూడా ప్రమాదాలను కోరి తెచ్చుకుని వారి కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని మిగిల్చరాదని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసమద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో వానాకాలం 2024 పంటల పునః పరిశీలన కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యవసాయ అధికారిని ఎన్ విజయనిర్మల పలు పంటల క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతు సోదరులు ప్రతి సీజన్లో వారు సాగుచేసిన వ్యవసాయ పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి వానాకాలం మరియు యాసంగి సీజన్లో రైతు సోదరులు తప్పనిసరిగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని కోరారు.అలా చేయని సమక్షంలో పంట ఉత్పత్తులు అమ్మే సమయంలో రైతు సోదరులకు ఇబ్బందులు కలుగుతాయని,కావున రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రస్తుతము వానాకాలం మరియు యాసంగి సీజన్లలో సాగు చేసిన పంటలలో వివిధ పరుగులు తెగులను గమనించి,వాటి నివారణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాధికారి బి.వెంకన్న,వ్యవసాయ విస్తరణ అధికారి మంగ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ 8300కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని ఎస్ యఫ్ ఐ జఫర్ఘడ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏం ఆర్ ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏం ఆర్ ఓ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ యఫ్ ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చలగాటం ఆడుతోందని అన్నారు విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తుంది అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో ఉన్న గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు .. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను నియోజక వర్గ ఇంచర్జిలను అడ్డుకుంటాం అని హెచ్చరించారు కాంగ్రెస్ నాయకులు ఇప్పటి విద్యా శాఖ మంత్రి నీ నియమించలేదు అని మండి పడ్డారు విద్యా రంగ పై కనీస అవగాహన లేదని అన్నారు విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే ప్రజలు తగిన బుద్ది చెప్తారని అన్నారు మరియు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు శ్రీకాంత్ అభి సంబరాజు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి




**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చెన్నూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు వెళ్లి ఎమ్మార్వో కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ విచ్చేసి మాట్లాడుతూ. గత ఆరు సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ మరియు ఫీజు రివర్స్మెంట్ రాష్ట్రంలో 8000 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నది దానివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వాళ్ళ చదువు పూర్తి చేసుకొని పై చదువులు చదవాలంటే సర్టిఫికెట్లు ఆ సర్టిఫికెట్లు ఆ విద్య సంస్థలు ఇవ్వట్లేదు. అన్నంగా స్కాలర్షిప్ ఫీజ్మెంట్ రాలేదు కనుక మీరు డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని అంటున్నారు. ఫీజులు కట్టలేక విద్యార్థులు పై చదువులకు పోలేక వాళ్ళ విద్యను మధ్యలో ఆపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ధావన్, శ్రీకాంత, చెన్నూరు మండల కమిటీ సభ్యులు శ్రీహరి, దాసరి రిషి, జయంత్, యశ్వంత్, ప్రశాంత్, రాజేందర్, అనిల్, రంజిత్, మండలంలోని విద్యార్థులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా వైద్యాధికారి ??డాక్టర్ రవీందర్ గౌడ్





**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం జఫర్గఢ్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ సందర్శించడం జరిగింది. జఫర్గఢ్, కునూర్ ఆరోగ్య కేంద్రాలు రోజు చేస్తున్న అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ మీద రివ్యూ సదస్సు ఏర్పాటు చేశారు.,ఇందులో ఏ న్ సి నమోదు, పిల్లల టీకాలు సరైన సమయంలో జరపాలి అని వారికి సూచించారు. గవర్నమెంట్ హాస్పిటల్స్ లో డెలివరీ పెంచాలి అని , ప్రైవేటు హాస్పిటల్ లో తగ్గించాలి అని చెప్పారు.ఎక్కువగా నార్మల్ డేలివరీ లు జరిగేలా మోటివేషన్ చేయాలిఅని చూసించ్చారు .అలాగే ఆశ కార్యకర్తలకు ఆశ రిజిస్టర్స్ ను డి ఎం హెచ్ ఓ చేతుల మీదుగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ . సుధీర్ ,డాక్టర్ . శ్రీదేవి , మరియు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ భాస్కర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ . వీరాంజనేయులు, సూపరింటెండెంట్ డాక్టర్ . నరేందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ .సునీత , డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రాజమల్లు, పీహెచ్సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్. విష్ణు, డాక్టర్ రజమల్లు, ఎంఎల్ హెచ్ పి లు, జఫర్గఢ్,కునూరు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
మండలం లోని ఉప్పుగల్ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య,కనకయ్య, సత్యనారాయణ రెడ్డి, వెంకటస్వామి, భాస్కర్ అశోక్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలి




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
పెండింగ్ లో ఉన్న 8,000 కోట్ల స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో కాలేజి కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు చరణ్,అరుణ్ లు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ రాకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా తమలాంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు చదువు అందని ద్రాక్షగా మారుతుందని తెలిపారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ గోసలను పట్టించుకొని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అరుణ్, వినయ్, తరుణ్, అన్వేష్,చంటి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కమిటి ఎన్నిక

**-అధికార ప్రతినిధిగా దేవపంగు మంగయ్య**

**తరంగాలు మఠంపల్లి ప్రతినిధి**



మఠంపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు గా దేవపంగు బాబు ఉపాధ్యక్షుడు ఆవుల సైదులు ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి అధికార ప్రతినిధి దేవపంగు మంగయ్య కార్యదర్శి శంకర్ కోశాధికారి నంద్యాల విద్యాసాగర్ రెడ్డి కార్యవర్గ సభ్యుడు సౌదాసత్ పాండు నాయక్ ఎన్నిక కావడం జరిగింది.

## సామాజిక సేవలో కాంగ్రెస్ యువనాయకుడు

**-మాఖం నరసింహారావు**



**తరంగాలు మఠంపల్లి ప్రతినిధి**
మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు మాఖం నరసింహారావు గ్రామంలోని పలు అభివృద్ధి పనులను తన స్వంతఖర్చులతో పూర్తిచేయిస్తున్నాడు. ఈమధ్యకాలంలో గంగమ్మ దేవాలయం వద్ద మంచినీటి మోటర్ కు మరమ్మతులు చేయించడమే కాక, తుఫాన్ సహాయక చర్యలలో తన పూర్తి సహకారం అందించడం జరిగింది.శుక్రవారం గ్రామంలోని 12,13 వార్డులలో కంప చెట్లను, వ్యర్థ్యాలను జె సి బి ద్వారా తొలగించి గుంతలమయంగా ఉన్న రోడ్డును ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలించి చదును చేయించడం జరిగింది. ఈసందర్భంగా మాఖం నరసింహారావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతుసహకారం అందిస్తానని తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# వనపర్తిలో ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు






**-ముఖ్య అతిథులుగా హాజరైన రావుల మరియు రాచాల**






**వనపర్తి తరంగాలు**
వనపర్తి పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కో-ఎడ్) నందు తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ గిరిధర్ రావుల గారు విశిష్ట అతిథిగా బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హాజరైనారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక "పునాస" సంచికను వారు ఆవిష్కరించారు అనంతరం ఎస్పీ రావుల గిరిధర్ దాశరథి జీవితం మరియు సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు. దాశరథి రాసిన నవరాత్రి కవితలోని నిషా లేని నాడు హుషారేమీ లేదు కుశలేని నాడు మనం మాతో లేదు గోదావరి గురించి చెబుతూ గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు తెలిపారు.పూలరంగు పూలరంగు దాని గురించి మాట్లాడుతూ నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు ముఖ్య అతిథులను స్వాగతం పలికిన విధానానికి విద్యార్థులను అభినందించారు.చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ మరియు సాహిత్య వేత్తలు డా.నాళేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి, అర్థ చంద్రప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి, డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జు మల్లయ్య,యం.రంజిత్ కుమార్, నాయకులు సంపత్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, ఆంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్వాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గవర్నర్



**తుర్కయంజాల్,తరంగాలు**
బిజెపి సీనియర్ నాయకులు సామ అల్వాల్ రెడ్డి గతవారం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి వారితోపాటు విశ్వ హిందూ పరిషత్తు జాతీయ అధికార ప్రతినిధి శశిధర్,బిజెపి నాయకులు కళ్లెం బాల్ రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కరుణాకర్, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ , మున్సిపాలిటీ అధ్యక్షులు తూళ్ల నర్సింహా గౌడ్, కొత్త రామ్ రెడ్డి, బిజెపి మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా పాఠశాలల్లో గ్రంథాలయాలు




**జహీరాబాద్ తరంగాలు**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూం టు రీడ్ సంస్థ సహకారంతో 30 పాఠశాలలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం...ఒక్కో పాఠశాలకి 777 పుస్తకాలను అందజేస్తూ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందని తెలుపుతూ, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది. శిక్షణలో భాగంగా జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, కోహీర్ మండలాల పాఠశాలలకు సంబంధించి 30 పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా ఒకటవ తరగతి బోధనాభ్యాసం గురించి మరియు లైబ్రరీ కార్యక్రమాలను గురించి ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందని, ఒకటవ తరగతికి పాఠ్యప్రణాళికను గురించి బోధనా ప్రణాళికను గురించి టీచర్లకు శిక్షణ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి బసవరాజు, జాఫర్ అలీ, అడాడమిక్ మానిటరింగ్ అఫెసర్ అనురాధ, ప్రోగ్రామ్ అసోసియేట్ శ్రీహర్ష, తేజస్వ, ప్రోగ్రాం నిధులు రవి, విజయశ్రీ, సంధ్య, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## బి ఎన్ రెడ్డి నగర్ లో క్రీడలను ప్రారంభించిన ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి



**బి ఎన్ రెడ్డి నగర్,తరంగాలు**
బి.ఎన్.రెడ్డి.నగర్ ,గుర్రంగూడ నందు జరుగనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు. ఈ సందర్భంగా ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక పునరుత్తేజానికి ఎంతో ఉత్తేజాన్ని ఇస్తుందనీ అన్నారు. ప్రతి ఒక్కరు ఉదయం లేదా సాయంత్రం తప్పకుండా వ్యాయామం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్.డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మాధవరం నర్సింగ్ రావు,రవి ముదిరాజ్,భాస్కర్ సాగర్,సతీష్ గౌడ్,తిలక్ రావు మరియు పలువురు నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు





**రంగారెడ్డిజిల్లా, తరంగాలు**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు సైబర్ క్రైమ్ పై అవేర్నెస్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు, అలాగే విద్యార్థులు తమ జాగ్రత్తలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్, యాజమాన్యం ,విద్యార్థులు,సిబ్బంది. పోలీస్ అధికారులు పాల్గొన్నారు ,

## మూసి పరవాహక ప్రాంతం లో ఇండ్లు పోయిన వారికి అండగా ఉంటాం బిజెపి నాయకులు



**తూర్కయంజాల్ తరంగాలు**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు దగ్గర కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి చేపట్టిన దీక్షలో పాల్గొన్న రాష్ట బిజెపి క్రమం శిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, తుర్కయంజాల్ మున్విపాలిటీ బిజెపి అధ్యక్షులు తూళ్ల నర్సింహా గౌడ్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్రీమతి తూళ్ల వసంత, మైలారం బాబు, వడ్డగోని అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తీవ్ర దగ్గుతూ అస్వస్థతకు గురైన న్యాల్కల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 11 మంది విద్యార్థినులు...



**జహీరాబాద్ తరంగాలు**
సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 11 మంది విద్యార్థినులు తీవ్ర దగ్గుతూ అనారోగ్యాలకు గురయ్యారు. శుక్రవారం చికిత్స కోసం జహీరాబాద్ ఏరియా దవాఖానకు తీసుకురాగా విద్యార్థినులు తీవ్రమైన దగ్గుతో ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు గత రెండు రోజులుగా తీవ్రంగా దగ్గుతున్నారని గుర్తించిన కేజీబీవీ పాఠశాల సిబ్బంది న్యాల్కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకపోగా అక్కడ చికిత్సలు చేశారు. దగ్గు తగకపోవడంతో 11 మంది విద్యార్థినిలను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. తీవ్రంగా దగ్గడంతో పాటు శ్వాస తీసుకోవడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. విద్యార్థులు ఆలా దగ్గడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురి అయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి డాక్టర్ మాట్లాడుతూ... పాఠశాల చుట్టూ ప్రక్కల జరిగే కన్స్ట్రక్షన్స్ పనులు, పెయింట్స్ పనుల వల్ల దగ్గు, దమ్ము వచ్చి పిల్లలకు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 11 మందిలో 8 మంది విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ముగ్గురు విద్యార్థినులకు ఎక్కువ శ్వాస ప్రాబ్లం ఉండడంతో వారిని ఆక్సిజన్ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థుల తల్లి తండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆసుపత్రి డాక్టర్లు తెలిపారు.

## లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ తరంగాలు**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టూడెంట్స్ వివిధ రకాల పుస్తకాలు చదవడం హ్యాబీగా మార్చుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని సాధించవచ్చన్నారు.గొప్ప వ్యక్తుల జీవిత కథనాలు చదవడం ద్వారా స్టూడెంట్స్ తమకు కావాల్సిన జీవిత స్ఫూర్తి పొందవచ్చన్నారు. మోడల్ డిగ్రీ కాలేజీలో త్వరలో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్ వివేకానంద,ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్, కాలేజీ స్టాఫ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## నవంబర్ 7న రంగారెడ్డి జిల్లాలో బీసీ కమిషన్ బృంద పర్యటన

**-కలెక్టర్ శశాంక**



**రంగారెడ్డిజిల్లా.తరంగాలు**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైనరిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయపార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణబీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 7న రంగారెడ్డి జిల్లాకువిచ్చేయనుందని కలెక్టర్ శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించినవంబర్ 7న రంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వకసమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లనుతెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలనుపేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కునివేదించవచ్చని కలెక్టర్ శశాంక సూచించారు.

# బిజినెస్

## ఫోక్స్‌వ్యాగన్ వర్చ్యూస్ స్పందన భేష్



జర్మనీకి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్‌కి చెందిన వర్ట్యూస్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. దేశీయ మార్కెట్లోకి విడుదల చేసిన రెండేండ్లలోనే 50 వేల యూనిట్లు అమ్ముడయ్యాయి. సరాసరిగా ఒక్కరోజు 60 యూనిట్ల వర్చ్యూస్ కారు అమ్ముడైందని ఫోక్స్‌వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు.ఈ ఏడాదిలో 17 వేల కార్లు అమ్ముడయ్యాయి. వర్చ్యూస్ జీటీ లైన్, వర్టస్ జీటీ ప్లస్ స్పోర్ట్ మాడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ప్రీమియం సెడాన్ విభాగంలో అత్యధికంగా అమ్ముడవుతున్నది వర్చ్యూస్ అని ఆయన చెప్పారు. ప్రస్తుతేడాది రెండో త్రైమాసికం ముగిసేనాటికి వర్చ్యూస్, టైగూన్ లక్ష వాహనాలు అమ్ముడయ్యాయి.

## బీవోబీ లాభం 5,238 కోట్లు

ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,238 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,253 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది.సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.32,033 కోట్ల నుంచి రూ.35,445 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీదనే రూ.30,263 కోట్లు సమకూరింది. క్రితం ఏడాది 3.32 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ ఈసారికిగాను 2.50 శాతానికి తగ్గిందని, అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా మొండి బకాయిలు 0.76 శాతం నుంచి 0.60 శాతానికి దిగాయి. క్యాపిటల్ అడెక్వసీ రేషియో 16.26 శాతానికి పెరిగింది.

## వరుసగా రెండో నెలలోనూ భారీగా

# పెరిగిన బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్లు..

**-జియో ఎయిర్ టెల్‌లకు తప్పని డిక్లైన్**

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత గత జూలైలో ప్రముఖ ప్రైవేట్ టెలికం కంపెనీలు ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ రీచార్జీలు దాదాపు 25 శాతం పెంచేశాయి. దీంతో ప్రైవేట్ మొబైల్ ఫోన్ల యూజర్లు. సదరు ప్రైవేట్ టెలికం కంపెనీలకు రాంరాం చెప్పి ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్)కు కలిసి వచ్చింది. భారీగా ప్రీ పెయిడ్ చార్జీలు పెంచిన ప్రైవేట్ టెలికం సంస్థలు ప్రతి నెలా సబ్ స్క్రైబర్లను భారీగా కోల్పోతుండగా, బీఎస్ఎన్ఎల్ మాత్రం న్యూ సబ్ స్క్రైబర్లను చేర్చుకోవడంలో ముందు వరుసలో నిలిచింది.జూలైలో మార్కెట్ వాటాలో 7.59 శాతం



సబ్ స్క్రైబర్లను పెంచుకున్న బీఎస్ఎన్ఎల్, గత ఆగస్టు నెలలో 7.84 శాతం వాటా పెంచుకోవడం గమనార్హం. ఆగస్టులో బీఎస్ఎన్ఎల్ ఎంచుకున్న సబ్ స్క్రైబర్ల సంఖ్య 25 లక్షలు పెరిగితే, అంతకుముందు జూలైలో 29.4 లక్షల మంది సబ్ స్క్రైబర్లు జత కలిశారని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తెలిపింది. ట్రాయ్ గణాంకాల ప్రకారం దేశంలోనే అతిపెద్ద టెలికం సంస్థ రిలయన్స్ గత ఆగస్టు నెలలో 40 లక్షలు, భారతీ ఎయిర్ టెల్ 24 లక్షలు, వొడాఫోన్ ఐడియా 18.7 లక్షల యూజర్లను కోల్పోయాయి. అంతకు ముందు జూలైలో రిలయన్స్ జియో 7,58,463 మంది సబ్ స్క్రైబర్లు, భారతీ ఎయిర్ టెల్ 16,94,300 మంది, వొడాఫోన్ ఐడియా 14,13,910 మంది సబ్ స్క్రైబర్లను కోల్పోయింది. మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు ఆగస్టు నెలలో 83 లక్షలు, జూలైలో 38.6 లక్షల సబ్ స్క్రైబర్లను కోల్పోయాయి.

## ఆపిల్‌కు ఇండోనేషియా షాక్..
## ఐ-ఫోన్ 16 ఫోన్ల విక్రయంపై నిషేధం.. కారణమిదేనా..?!

ఆపిల్ ఐ-ఫోన్ అంటే ప్రతి ఒక్కరికీ క్రేజీ.. కానీ ఇండోనేషియా మాత్రం ఆపిల్ ఐ-ఫోన్లను నిషేధించింది. గత నెలలో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లు ఇండోనేషియా సరిహద్దుల్లోపల కనిపిస్తే చట్ట విరుద్ధం అని ఆ దేశ పరిశ్రమలశాఖ మంత్రి అగస్ గుమీవాంగ్ కర్టాసాష్మిత ప్రకటించారు. విదేశాల నుంచి ఐ-ఫోన్ 16 ఫోన్లు కొనుగోలు చేయొద్దని యూజర్లను హెచ్చరించారు. ఇండోనేషియాలో పెట్టుబడులు పెడతామని ఇచ్చిన హామీలను ఆపిల్ నిలబెట్టుకోనందు వల్లే ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్లపై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. ఇండోనేషియాలో 95 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని ఆపిల్ హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో 14.75 మిలియన్ డాలర్లకు మాత్రమే పరిమితమైంది.ఈ పరిస్థితుల్లో



ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్ల విక్రయాలకు తమ శాఖ లైసెన్సులు ఇవ్వలేదని పరిశ్రమలశాఖ మంత్రి అగస్ గుమీవాంగ్ కర్టాసాష్మిత ప్రకటించారు. అయితే విదేశీ పర్యాటకులకు మినహాయింపు ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించినా, ఇప్పటికే ఇండోనేషియాలో పర్యటిస్తున్న విదేశీ పర్యాటకులు, పర్యటించనున్న వారు ఆందోళనతో గందరగోళానికి గురవుతున్నారు ఐ-ఫోన్ 16 ఫోన్ మీద 'ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటీ (ఐఎంఈఐ) సర్టిఫికెట్' వినియోగించనందు వల్లే వాటిని నిషేధించినట్లు కర్టాసాస్మిత చెప్పారు. 'మీరు దేశంలో ఐ-ఫోన్ 16 ఫోన్ వాడుతున్నట్లయితే అది చట్ట విరుద్ధం అని ఆయన స్పష్టం చేశారు. చట్ట విరుద్ధంగా ఐ-ఫోన్ 16 ఫోన్లను వాడుతున్న వారి సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రజలను కోరారు.

# 156 పరుగులకే భారత్ ఆలౌట్!

# స్పోర్ట్స్

**బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన**

టీమిండియా ఆటతీరు మారలేదు. న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన.. పూణే టెస్టులోనూ పేలవ ఆట తీరును ప్రదర్శించింది. పూణే తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్.. భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఏడు వికెట్లతో చెలరేగి.. ఇండియన్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బకొట్టాడు. రవీంద్ర జడేజా (38) టాప్ స్కోరర్. న్యూజిలాండ్ 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్ సాధించింది. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. 16/1 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ తొలి సెషన్‌లోనే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లంచ్ అనంతరం కూడా పరిస్థితి మారలేదు. స్వల్ప వ్యవధిలోనే మిగిలిన వికెట్లను కోల్పోయింది. రవీంద్ర జడేజా (38), యశస్వి జైస్వాల్ (30), శుభ్‌మన్ గిల్ (30) మాత్రమే ఫర్వాలేదనిపించారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (18



నాటౌట్) దూకుడుగా ఆడాడు. ఒకే ఓవర్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టడంతో భారత్ స్కోరు 150 దాటేసింది. లేదంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేది.మిచెల్ శాంట్నర్ (7/53), గ్లెన్ ఫిలిప్స్ (2/26) స్పిన్ దెబ్బకు భారత్ విలవిల్లాడింది. రోహిత్ శర్మ (0), జస్ప్రీత్ బుమ్రా (0) డకౌట్ అయ్యారు. విరాట్ కోహ్లీ (1), రిషబ్ పంత్ (18), సర్ఫరాజ్ ఖాన్ (11), ఆర్ అశ్విన్ (4), ఆకాశ్ దీప్ (6) ఎక్కువ పరుగులు చేయలేకపోయారు. ప్రస్తుతం న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ ఆడుతోంది. ఓపెనర్లు దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. కివీస్ ప్రస్తుతం 132 లీడ్‌లో ఉంది.


## న్యూజిలాండ్ మహిళలతో వన్డే సిరీస్‌లో భారత్ బోణీ

న్యూజిలాండ్ మహిళలతో వన్డే సిరీస్‌లో భారత్ బోణీ కొట్టింది. గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 40.4 ఓవర్లలో 168 పరుగులకే ఆలౌటైంది. ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధ యాదవ్ (3/35), అరంగేట్ర పేసర్ సైమా ఠాకోర్ (2/26) సత్తాచాటారు. దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. రెండో వన్డే అహ్మదాబాద్‌లోనే ఆదివారం జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 44.3 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. తేజల్ హసబ్నిస్ (42బీ 64 బంతుల్లో 3ఐ4), దీప్తి శర్మ (41బీ 51 బంతుల్లో 2ఐ4, 1ఐ6), యాస్తిక భాటియా (37బీ 43 బంతుల్లో 5ఐ4), జెమీమా రోడ్రిగ్స్ (35బీ 36 బంతుల్లో 1ఐ4),



షెఫాలి వర్మ (33బీ 22 బంతుల్లో 5ఐ4, 1ఐ6) రాణించారు. కెప్టెన్ స్మృతి మంధాన (5), దయాళన్ హేమలత (3) విఫలమయ్యారు. కివీస్ బౌలర్లలో అమేలియా కెర్ (4/42), జెస్ కెర్ (3/49) కట్టడి చేశారు. ఛేదనలో న్యూజిలాండ్‌కు ఆరంభం దక్కలేదు. ఓపెనర్ సుజీ బేట్స్ (1) త్వరగానే పెవిలియన్ చేరింది. ఈ సమయంలో జార్జియా ప్లిమ్మర్ (25), లారెన్ డౌన్ (26) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. దీప్తి శర్మ, రాధ యాదవ్‌లు వీరిని పెవిలియన్ చేర్చారు. సోఫీ డివైన్ (2) విఫలమైంది. బ్రూక్ హాలిడే (39), మ్యాడీ గ్రీన్ (31), అమేలియా కెర్ (25 నాటౌట్) పరుగులు చేసినా మిగతావారి నుంచి సహకారం లేకపోయింది. భారత బౌలర్లలో రాధ యాదవ్ (3/35), సైమా ఠాకోర్ (2/26) రాణించారు.

## ఎవరైనా సాయం చేయండి..
## శిఖర్ ధావన్ పోస్ట్ వైరల్!



టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అసవరం లేదు. కరోనా మహమ్మారి సమయంలో అయితే.. భార్య, పిల్లలతో కలిసి రచ్చరచ్చ చేశాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన గబ్బర్.. నెట్టింట పోస్టులు పెడుతూ అభిమానులతో టచ్‌లోనే ఉన్నాడు. తాజాగా 'లడ్డూ బాబా' వీడియోతో ధావన్ ఆకట్టుకున్నాడు. అయితే గబ్బర్ చేసిన ఓ పోస్టు అభిమానుల అటెన్షన్‌కు గురిచేస్తోంది. 'నాకు నిద్ర పట్టడం లేదు. ఎవరైనా సాయం చేయండి' అంటూ గురువారం రాత్రి 10.30 గంటలకు శిఖర్ ధావన్ తన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టాడు. ఈ పోస్ట్ వైరల్ కాగా.. అభిమానులను ఆందోళనకు గురిచేసింది. ధావన్‌కు ఏమైందంటూ అభిమానులు పెద్ద ఎత్తున స్పందించారు. 'మీకు ఏమైంది సర్. ఏం జరిగినా ధైర్యాన్ని కోల్పోవద్దు. పోరాడుతూనే ఉండాలి' అని ఒకరు కామెంట్ చేయగా.. 'నీకేం కాదు ధావన్, నువ్వొక ఛాంపియన్‌వి' అని మరొకరు కామెంట్ చేశారు. 'మంచి నిద్ర కోసం యోగా చెయ్యి', 'త్వరలోనే మీకు కష్టకాలం తీరిపోతుందని భావిస్తున్నా', 'మీకు కష్టాలను సన్నిహితులతో పంచుకోండి' అంటూ కొందరు సలహాలు ఇస్తున్నారు. 2021లో అయేషా ముఖర్జీతో గబ్బర్ విడిపోయిన విషయం తెలిసిందే.ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ అందరిని ఆశ్చర్యపరిచాడు. ఓ సమయంలో టీమిండియా ఓపెనర్‌గా ధనాధన్ మెరుపులు మెరిపించాడు. కెరీర్‌లో భారత్ తరఫున 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 2315, వన్డేల్లో 6793, టీ20ల్లో 1759 పరుగులు చేశాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 17 సెంచరీలు బాదాడు. ఐపీఎల్‌లోనూ గబ్బర్ రాణించాడు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, పంజాబ్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 222 మ్యాచ్‌లు ఆడి 6769 పరుగులు చేశాడు. ఇందులో 2 శతకాలు, 51 అర్ధ శతకాలు ఉన్నాయి



## మొదటి సినిమానే ఓ సెన్సేషన్

### 15 ఏళ్లకే హీరోయిన్ గా ఎంట్రీ

సినీరంగుల ప్రపంచంలోకి బాలనటిగా అడుగుపెట్టి ఆ తర్వాత టాప్ హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కథానాయికగా తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇంకేముంది తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి పాపులారిటిని సంపాదించుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆ హీరోయిన్ చాలా స్పెషల్.. చైల్డ్ ఆర్టిస్టుగా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కథానాయికగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అయ్యింది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ ఆ తర్వాత మాత్రం ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. దీంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. 15 ఏళ్లకే చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మెరిసిన ఆ తార ఎవరో తెలుసా.. తనే హన్సిక మోత్వాని. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా హన్సిక పేరు మారుమోగింది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. స్టార్ స్టేటస్ రాకపోయినా జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంది హన్సిక. ఆమె నటనకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. టాలీవుడ్, కోలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ పలు హిట్ చిత్రాల్లో నటించింది. కానీ కొన్నాళ్లుగా ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో కేవలం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటుంది. కెరీర్ మధ్యలోనే తన స్నేహితుడి సోహైల్ ఖతురియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న హన్సిక..సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తాజా ఫోటోలను, అభిమానులతో పంచుకుంటుంది. మె షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హన్సిక తన లుక్‌ను పూర్తిగా మార్చుకుని మరింత అందంగా మారింది. గతంలో హన్సిక గురించి అనేక విమర్శలు వచ్చాయి. హన్సిక హార్మోజ్ ఇంజక్షన్ వేసుకుందని జోరుగా వార్తలు వచ్చాయి. కానీ వాటిపై క్లారిటీ ఇచ్చింది. నాపై వచ్చిన ఆరోపణలు నన్ను చాలా బాధించాయని హన్సిక తెలిపింది.

## నా విలువను పెంచదు..

### పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

## 14 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్న ఐశ్వర్యరాయ్ ఫాలో అయ్యేది ఒకరినే

భర్త అభిషేక్ బచ్చన్‌తో విడాకులు తీసుకున్నారనే పుకార్లపై ఐశ్వర్యారాయ్ గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. కొద్ది రోజుల క్రితం ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసేసుకున్నారు అంటూ కూడా వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్యారాయ్ సోషల్ మీడియాలో బాగా పాపులర్. ఐశ్వర్య రాయ్ 14.3 మిలియన్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు కానీ ఐశ్వర్య రాయ్ ఇన్‌స్టాగ్రామ్‌లో కేవలం 1 వ్యక్తిని మాత్రమే అనుసరిస్తున్నారు. ఆ వ్యక్తి మరెవరో కాదు.. ఆమె భర్త అభిషేక్ బచ్చన్. ఐశ్వర్యరాయ్ తన భర్త అభిషేక్ బచ్చన్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతుంది. ఐశ్వర్యారాయ్ తన భర్తతో కలిసి కొన్ని ఫోటోలను కూడా గతంలో ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఐశ్వర్య రాయ్ అక్టోబర్ 22 న తన తల్లి, కుమార్తె ఆరాధ్యతో సహా తన కుటుంబంతో .. కజిన్ పుట్టినరోజు పార్టీలో ఎంజాయ్ చేస్తూ కనిపించింది. ఈ ఫోటోను ఐశ్వర్యారాయ్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోలో అభిషేక్ బచ్చన్ కనిపించలేదు. దీంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరింది. ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ 20 ఏప్రిల్ 2007న వివాహ బంధంతో ఏకమయ్యారు. పెళ్లయిన 4 సంవత్సరాల తరువాత, ఈ దంపతులకు ఆరాధ్య జన్మించింది. ఆరాధ్యకు 12 ఏళ్లు నిండాయి. ఐశ్వర్యరాయ్ ఎప్పుడూ తన కూతురి ఫోటోలను తన అభిమానులతో పంచుకుంటుంది. ఐశ్వర్యరాయ్ కూతురు ఆరాధ్య ఎప్పుడూ తన తల్లితోనే కనిపిస్తుంది. కాగా ఆరాధ్యకు కూడా అమ్మ అందమే వచ్చిందని.. తను పక్కాగా హీరోయిన్ అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.






## క్యూరియాసిటీ పెంచుతున్న కిరణ్ అబ్బవరం క ట్రైలర్

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . 970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న క ట్రైలర్ రానే వచ్చింది. ట్రైలర్ సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సాగుతూ క్యూరియాసిటీ పెంచుతోంది.పోస్టు మాస్టర్ వాసుదేవ్‌గా కనిపించబోతున్నాడు కిరణ్ అబ్బవరం. ఈ ఊరేంటి చాలా విచిత్రంగా ఉంది. మధ్యాహ్నం మూడు గంటలకే చీకటి పడిపోతుందని వాసుదేవ్ ఓ గ్రామస్థుడిని అడిగితే.. మా ఊరు చుట్టూ ఎత్తైన కొండలుంటాయి. కొండల మధ్యలో మా ఊరుంటుంది. మధ్యాహ్నం మూడయ్యే సరికి సూర్యుడు కొండల వెనక్కి వెళ్లిపోయి.. ఆ నీడ మా ఊరి మీద పడి 3 గంటలకే చీకటి పడిపోతుందబ్బాయి.. అంటూ సాగుతున్న సంభాషణలు క్యూరియాసిటీ పెంచుతున్నాయి. చీకటి వలయం.. గందరగోళం.. ఏప్రిల్ 22 1977 ఆ రోజు నీకొచ్చిన ఉత్తరాన్ని తెరిచి చదివావు. అందులో ఏముంది.. అంటూ ఓ అజ్ఞాత వ్యక్తి అడుగుతున్నాడు. ఇంతకీ ఉత్తరంలో ఏముంది..? వాసుదేవ్ ఆ ఉత్తరాన్ని చదివి ఏం చేశాడనేది సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్ చెబుతోంది. ఇదివరకెన్నడూ నయా అవతార్‌లో ఎంటర్‌టైన్ చేయబోతున్నట్టు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. టైం ట్రావెల్ కథాంశం చుట్టూ తిరిగే క చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**